మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



పదేండ్ల పాలనకు ప్రొఫెసర్ 'సర్' స్ఫూర్తి

› 3 జయశంకర్ వర్ధంతి సందర్భంగా కేసీఆర్ నివాళి

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శుక్రవారం FRIDAY 21.6.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ॥ సంచిక (Issue): 358 ॥ వెల (Price) రూ.6.50 | చతుర్దశి

శుక్రవారం, సూర్యోదయం: 5-43, సూర్యాస్తమయం: 6-53. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: చతుర్దశి ఉదయం 7-32 వరకు, తదుపరి పౌర్ణమి. నక్షత్రం: జ్యేష్ఠ సాయంత్రం 6-19 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 10-39 నుంచి పగలు 12-17 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-21 నుంచి ఉదయం 9-14 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-44 నుంచి పగలు 1-36 వరకు. అమృతకాలం: ఉదయం 9-27 నుంచి ఉదయం 11-04 వరకు. ఆరుద్ర కార్తె రాత్రి 12-05 గంటలకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

## హామీల భారం.. చూపండి మార్గం



బోస్టన్ కన్సల్టెన్సీతో కర్ణాటక సర్కారు ఒప్పందం

- నిధుల సమీకరణ, ఆదాయం పెంపుపై సలహాలివ్వండి
- ప్రైవేటు కన్సల్టెన్సీని ఆశ్రయించిన కర్ణాటక ప్రభుత్వం
- 6 నెలలకు ఫీజు కింద ఏకంగా రూ.9.5 కోట్లు చెల్లింపు
- అలవిగాని ఐదు గ్యారెంటీలతో ప్రభుత్వం ఆగమాగం
- స్కీముల అమలు కోసం ఇప్పటికే ప్రజలపై చార్జీల భారం

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, జూన్ 20 (నమస్తే తెలంగాణ): అలవిగాని ఐదు గ్యారెంటీలను ప్రకటించి కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. వాటిని అమలు చేయలేక ఆపసోపాలు పడుతున్నది. హామీల కోసమని ఇప్పటికే ప్రజలపై పన్నులవాత మొదలు పెట్టిన సిద్ధరామయ్య సర్కారు.. ప్రభుత్వ ఆదాయం పెంచడానికి అమెరికాలోని బోస్టన్ కేంద్రంగా పనిచేస్తున్న బోస్టన్ ప్రైవేటు కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ) గడప తొక్కింది. 5 గ్యారెంటీలకు, ఇతరత్రా ప్రాజెక్టుల వ్యయానికి అవసరమైన నిధులు ఎలా రాబట్టాలో సలహాలు ఇవ్వాలని మొరపెట్టుకొంటున్నది. నిరుడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఐదు గ్యారెంటీల ప్రచారంతో ఊదరగొట్టిన కాంగ్రెస్.. ఎట్టకేలకు కర్ణాటకలో అధికారంలోకి వచ్చింది. అయితే, ఈ హామీలను అమలు చేయాలంటే రాష్ట్ర ఖజానాపై ఏటా రూ.50-60 వేల కోట్ల భారం పడుతున్నది. దీంతో గ్యారెంటీల అమలుకు అయ్యే వ్యయాన్ని తగ్గించుకోడానికి ఇప్పటికే చార్జీల పెంపు, పన్ను వసూళ్లను సర్కారు మొదలుపెట్టింది. అయినప్పటికీ, హామీల అమలుకు అవసరమైన నిధులు చాలట్లేదు. దీంతో ఆదాయాన్ని పెంచే సలహాలు, సూచనలు ఇవ్వాలంటూ గత మార్చిలో రాష్ట్ర ఆర్థిక శాఖ పలు ప్రైవేటు సంస్థల నుంచి ఈవోఐ(ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్)లను › 8వ పేజీలో



## రుణ మాఫీ ఒకే దఫాలో!

### నేటి క్యాబినెట్ భేటీలో అదే ప్రధాన ఎజెండా

హైదరాబాద్, జూన్ 20 (నమస్తే తెలంగాణ): రైతు రుణమాఫీపై ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళ్తుందనే అంశంపై శుక్రవారం స్పష్టత వచ్చే అవకాశం ఉన్నది. శుక్రవారం జరిగే క్యాబినెట్ సమావేశంలో రుణమాఫీపైనే ప్రధానంగా చర్చించే అవకాశం ఉన్నట్టు సమాచారం. రుణమాఫీ ఏ విధంగా చేయాలి? షరతులు పెట్టాలా? వద్దా? ఒకవేళ పెడితే ఏ మేరకు పెట్టాలి? అంశాలపై చర్చించే అవకాశం ఉన్నది. ఒకేసారి రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేసే అంశంపైనా క్యాబినెట్‌లో చర్చించనున్నారు. ఒకవేళ చేయాలని భావిస్తే, ఇందుకు అవసరమైన నిధుల సమీకరణ ప్రభుత్వానికి సవాల్‌గా మారనున్నది. ఈ నేపథ్యంలో నిధులను ఏ విధంగా సమకూర్చుకోవాలనే అంశంపై కూడా క్యాబినెట్‌లో చర్చించనున్నారు. రైతులకు ఉన్న రూ.2 లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ › 10వ పేజీలో



## సీఎం కేజ్రీవాల్‌కు బెయిల్

మంజూరు చేసిన రౌస్ ఎవెన్యూ కోర్టు

ఉత్తర్వులు 48 గంటలు నిలుపుదల చేయాలన్న ఈడీ అభ్యర్థన తిరస్కరణ › 8

నేడు తీహార్ జైలు నుంచి కేజ్రీ బయటకు

ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేయనున్న ఈడీ

# ఆనాడు నై.. నేడు సై!



బొగ్గు బ్లాకుల వేలంపై గురువారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. చిత్రంలో మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్

సింగరేణి బొగ్గు బ్లాకుల వేలంపై 30 నెలల్లోనే నాలుక మడతేసిన రేవంత్

గనుల వేలానికి హాజరవ్వాలని నిర్ణయం

కాంగ్రెస్, బీజేపీ కలిసి సింగరేణికి దగా

క్యాప్టివ్ మైన్ ఇవ్వకుండా ముంచే కుట్ర

ఈ మిలాఖత్ వెనుక మతలబేమిటి?

సీఎం రేవంత్‌కు కేటీఆర్ సూటి ప్రశ్న

హైదరాబాద్, జూన్ 20 (నమస్తే తెలంగాణ): సింగరేణి సంస్థను ప్రైవేటీకరించే కుట్రలో భాగంగానే బొగ్గు గనులను ఆ సంస్థకు కేటాయించకుండా వేలం వేస్తున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ఆరోపించారు. కేసీఆర్ అధికారంలో ఉండగా బొగ్గు గనుల వేలాన్ని అడ్డుకున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీజేపీకి సహకరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్‌కు 16 మంది ఎంపీలు ఉండి ఉంటే నామినేషన్‌పై బొగ్గు గనులు సింగరేణికి వచ్చి ఉండేవని పేర్కొన్నారు. తెలంగాణ ఎంపీలు దీనిపై ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. గతంలో వీటిపై ప్రశ్నించిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు మౌనంగా ఎందుకు ఉన్నారని నిలదీశారు. గురువారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు జీ జగదీశ్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్‌తో కలిసి మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చేది మళ్లీ బీఆర్‌ఎస్సేనని, అప్పుడు వాటిపై నిర్ణయం తీసుకుంటాం కాబట్టి వేలంలో పాల్గొనేవారు ఇబ్బందులు పడొద్దని › 2వ పేజీలో

### వేలాన్ని ఆపి తీరాల్సిందే

బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలి

అవసరమైతే అఖిలపక్షంతో ప్రధాని వద్దకు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి › 2

### నేడు బొగ్గు గనుల వేలం

హాజరుకానున్న కేంద్రమంత్రి దూబే, డిప్యూటీ సీఎం భట్టి

- సింగరేణిపై కేంద్రం కత్తి.. దానికి పదునుపెడ్తున్న రేవంత్
- అందుకే బొగ్గు బ్లాకుల వేలానికి కాంగ్రెస్ సర్కార్ వత్తాసు
- కేసీఆర్ ఉన్నన్ని రోజులు వాళ్లు వేలానికి సాహసించలేదు
- గనుల మంత్రి కొత్తవి తేకపోగా ఉన్నవి అమ్ముతున్నడు
- బీఆర్‌ఎస్‌కు 16 మంది ఎంపీలెందుకని రేవంత్ అన్నడు
- 16 మంది ఎంపీలతోనే వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణ ఆగింది
- వీళ్లేమో చెరి 8 పంచుకొని.. సింగరేణిని ముంచుతున్నరు
- సింగరేణిని కాపాడేది కేసీఆర్, బీఆర్‌ఎస్ మాత్రమే
- అధికారంలోకి రాగానే ఈ ఒప్పందాలన్నీ రద్దు: కేటీఆర్



ఇందిరాపార్కు వద్ద గురువారం జరిగిన మహాధర్నాకు హాజరైన నిరుద్యోగులు

## ఉద్యోగాలిస్తారా? గద్దె దిగుతారా?

హామీలు అమలుచేసేదాకా వదిలిపెట్టం

నిరుద్యోగులు, విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు నిలబడినట్టు చరిత్రలో లేదు

1:100 నిష్పత్తిలో గ్రూప్-1 మెయిన్ పరీక్షలకు అభ్యర్థులను ఎంపిక చేయాలి

మహాధర్నాలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించిన నిరుద్యోగులు

నినాదాలతో దద్దరిల్లిన ధర్నా చౌక్

మహాధర్నాకు బీఆర్‌ఎస్ పూర్తి మద్దతు

**గ్రూప్-1లో 1600, గ్రూప్-2లో 2000, గ్రూప్-3లో 3000, డీఎస్సీలో 25 వేలు పోస్టులు పెంచాలి**

హైదరాబాద్, జూన్ 20 (నమస్తే తెలంగాణ): 'ఖబర్దార్ కాంగ్రెస్.. ఉద్యోగాలు ఇస్తారా? గద్దె దిగుతారా? గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలుచేసే దాకా వదిలి పెట్టే ప్రసక్తే లేదు.. నిరుద్యోగులు, విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు నిలబడినట్టు చరిత్రలో లేదు. మా ఉద్యమాలు హైదరాబాద్‌లోనే కాదు.. గ్రామాల్లో గడపగడపకు చేరేలా చేస్తాం..' అని నిరుద్యోగులు, విద్యార్థులు › 3వ పేజీలో



› 2

### చొప్పదండి ఎమ్మెల్యే సతీమణి ఆత్మహత్య

ఇంట్లోనే ఉరేసుకున్న రూపాదేవి

### బీహార్‌లో 65% కోటా రద్దు

రిజర్వేషన్ల పెంపు నిర్ణయాన్ని కొట్టేసిన పాట్నా హైకోర్టు › 8

నితీశ్ సర్కారుకు ఎదురుదెబ్బ

పై కోర్టుకు వెళ్తాం: డిప్యూటీ సీఎం

### ఢిల్లీకి సన్‌స్ట్రోక్

హడలెత్తిస్తున్న వడగాడ్పులు

24 గంటల్లో 22 మంది మృతి

నిఘంబోధ్ శ్మశానవాటికలో కొవిడ్ తర్వాత ఇప్పుడే అత్యధిక సంఖ్యలో అంత్యక్రియలు › 11

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

సూచించిన నేటి గుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

| 12 గుడ్ల రిటైల్ ధర | ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో | డ్రస్స్‌డ్ స్కిన్‌తో కిలో |
|---|---|---|
| ₹ 69 | 124 | 212 |
| | రిటైల్ లైవ్ బర్డ్ కిలో | స్కిన్‌లెస్ కిలో |
| | 146 | 241 |

Conditions Apply

## బదిలీకో రేటు!

అటవీశాఖలో అడ్డగోలుగా డిప్యూటేషన్లు, ట్రాన్స్‌ఫర్లు




చక్రం తిప్పుతున్న కీలక వ్యక్తి సహాయకుడు!

ఆయనను కలవనిదే ఏ ఒక్క పనీ జరగదు

పోస్టులను బట్టి పది లక్షల వరకు వసూళ్లు

దినదినగండంలా మారిన ఉద్యోగుల పరిస్థితి

ఎప్పుడు ఎవరిని బదిలీ చేస్తారోనని ఆందోళన

హైదరాబాద్, జూన్ 20 (నమస్తే తెలంగాణ): అటవీ శాఖలో ఇటీవల జరుగుతున్న 'మార్పు'లు కలకలం సృష్టిస్తున్నాయి. ఉద్యోగులను బదిలీ చేయడం, మాతృశాఖలకు తిరిగి రమ్మనడం, కొత్తవారిని అవసరం ఉన్న శాఖలకు పంపడం నిరంతరం జరిగే ప్రక్రియే. అయితే, ఇందులో కొందరి జోక్యం మితిమీరడం, బదిలీల పేరు చెప్పి శాఖతో సంబంధంలేని కొందరు వసూళ్ల దందాకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అటవీ శాఖపై ఒకాయన పెత్తనం చెలాయిస్తున్నాడనే విమర్శలున్నాయి. గతంలో ఎన్నడూ ఈ తరహా పద్ధతి లేదని చెప్తున్నారు. శాఖలోని అత్యంత కీలకమైన వ్యక్తికి సహాయకుడి హోదాలో వచ్చిన ఆయనను కలువనిదే ఏ పనీ జరగడంలేదని, ఆయనే సర్వమై ఫారెస్టు వ్యవస్థను నడిపిస్తున్నారని ఆ శాఖ వర్గాలు చెప్తున్నాయి. కీలక వ్యక్తి పేరు చెప్పి ఈయన సాగిస్తున్న అరాచకం అంతా ఇంతకాదు. ఇండియన్ ఫారెస్టు సర్వీసులో సుదీర్ఘ అనుభవం ఉన్న అధికారులను కూడా పిలిపించుకోవడం, గంటల తరబడి తన ముందు నిలబెట్టుకోవడం, ఏకవచనంతో పిలుస్తూ తానుచెప్పిన పని జరగాల్సిందే అంటూ హుకూం జారీచేయడం గమనార్హం. ఈ సహాయకుడు కీలక వ్యక్తి అండతో చెలరేగిపోతుండటం › 12వ పేజీలో


### ఖాళీ జాగలు నావే!

మారుతి కాలనీ ప్లాట్లపై మాజీ ప్రజాప్రతినిధి కన్ను!

కేఎం పేరుతో ఖనీలు.. వరంగల్‌లో దౌర్జన్యం › 12

- కరెంట్‌పై వి'తొండ'వాదం





### నిన్న తొండ.. నేడు బల్లి

- సైబర్ సిటీలో తెల్లవారుజామున నిలిచిన సరఫరా
- వినియోగదారుడి ట్వీట్‌కు విద్యుత్తు శాఖ వివరణ
- ట్రాన్స్‌ఫార్మర్‌పై బల్లిపడినందువల్లే అంతరాయమట!
- హైదరాబాద్ కరెంట్ కష్టాలపై నెట్టింట్లో ఛలోక్తులు › 2

### కరెంట్ కోత.. కోళ్ల మృత్యువాత!

వైరల్‌గా మారిన పౌల్ట్రీ రైతు స్వామి వీడియో › 2

### కాంగ్రెస్ మీటింగ్‌కూ పవర్ కట్

తరచూ అంతరాయం

చీకట్లోనే షబ్బీర్ స్పీచ్

## అక్రమార్కులు నిజమే!

- నీట్ పరీక్షకు ముందురోజే మాకు ప్రశ్నపత్రం అందింది
- రాత్రంతా జవాబులు బట్టీ పట్టాం: అరెస్టయిన విద్యార్థులు
- దేశంలో 'ఎడ్యుకేషన్ ఎమర్జెన్సీ'.. విపక్షాల ఆగ్రహం
- నీట్ రద్దు, కేంద్రమంత్రి రిజైన్‌కు విద్యార్థుల డిమాండ్
- కౌన్సెలింగ్‌ను ఆపబోము: సుప్రీంకోర్టు స్పష్టీకరణ
- ఎన్‌టీఏపై సమీక్షకు కేంద్రం ఉన్నతస్థాయి కమిటీ

నీట్ అక్రమాలు తవ్వినకొద్దీ బయటపడుతూనే ఉన్నాయి. 'పరీక్షకు ముందురోజు మాకు పేపర్ అందింది. రాత్రంతా బట్టీ పట్టాం' అని అరెస్టయిన విద్యార్థులు వెల్లడించారు. 40లక్షలకు పేపర్ కొన్నామని కొందరంటే, తమ బంధువులు తెచ్చి ఇచ్చారంటూ మరికొందరు చెప్పారు. పేపర్ రిగ్గింగ్ మాఫియా దేశాన్ని నడిపిస్తున్నదని విపక్షాలు మండిపడ్డాయి. నీట్‌ను రద్దుచేయడంతోపాటు, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు గురువారం దేశవ్యాప్తంగా ఆందోళనకు దిగారు. › 8

## 24 గంటల్లో ఐదు హత్యలు

వరుస ఘటనలతో వణుకుతున్న హైదరాబాద్

ఆసిఫ్‌నగర్ పోలీస్‌స్టేషన్ సమీపంలోనే ఇద్దరు హతం

మిత్రుడిని చంపిన దొంగ.. భార్యను హత్యచేసిన భర్త

రైలు పట్టాలపై శవమై తేలిన ఈదీబజార్ యువకుడు

మేడ్చల్ ఠాణా పక్కన నగలషాపు దోపిడీకి యత్నం

**చెంచు మహిళపై ముగ్గురి పైశాచిక దాడి**

పది రోజులుగా ఒకే గదిలో నిర్బంధించి చిత్రహింసలు



హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, జూన్ 20 (నమస్తే తెలంగాణ): విశ్వ నగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ నగరం అర్ధరాత్రి హత్యలతో ఉలిక్కిపడుతున్నది. దేశంలోని అన్ని మెట్రో నగరాల్లో హైదరాబాద్ నగరం సురక్షితమని ఉత్తరాది ఐటీ ఉద్యోగులు వేనోళ్ల పొగిడిన సందర్భాలు గుర్తు చేసుకుంటూ... ఇప్పుడు 'ఈ నగరానికి ఏమైంది?' అన్న ఆందోళన వ్యక్తమవుతున్నది. కొన్నిరోజుల కిందటనే ఒకేరోజు మూడు హత్యలతో పాటు వివిధ ప్రాంతాల్లో ధార్... బురఖా... చుడీదార్... భవారియా... ఇలా కొత్త కొత్త గ్యాంగులు ప్రవేశించి దోపిడీలకు పాల్పడుతుండగా... మరోవైపు హత్యల పరంపర నగరవాసులను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఈ క్రమంలో మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం అర్ధరాత్రి వరకు నగరంలోని వివిధ ప్రాంతాల్లో › 11వ పేజీలో

## డార్క్‌నెట్ పేపర్!

ఆన్‌లైన్‌లో విక్రయానికి యూజీసీ నెట్ ప్రశ్నపత్రం

పేపర్ లీక్ జరిగిందని ఒప్పుకున్న కేంద్రమంత్రి



న్యూఢిల్లీ, జూన్ 20: జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్‌లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఎంపిక కోసం నిర్వహించిన యూజీసీ-నెట్ ప్రశ్నపత్రం డార్క్‌నెట్‌లో లీక్ అయ్యిందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అంగీకరించారు. మంగళవారం ఈ పరీక్ష జరగగా, పరీక్షను రద్దు చేస్తున్నట్టు బుధవారం ఎన్‌టీఏ ప్రకటించింది. అయితే, పరీక్ష రద్దుకు స్పష్టమైన కారణాలను ఎన్‌టీఏ వెల్లడించలేదు. గురువారం › 8వ పేజీలో